

చేగుంటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్ తదితరులు

## చేగుంటలో ఇంటింటా ప్రచారం

చేగుంట, నవంబర్19 : దుబ్బాక బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచులు,స్థానికులు మండల ప్రజాప్రతినిధులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. చేగుంట మండల పరిధిలోని చిన్నశివునూర్, గొల్లపల్లి, చేగుంట మండల కేంద్రంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, సొసైటీ వైస్ చైర్మన్ పట్నం తానీషా,ఎంపీటీసీ గణేశన్‌తోపాటు పలువురు నాయకులు ఆదివారం ఇంటింటా ప్రచారం చేస్తూ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండల శాఖ అధ్యక్షుడు మ్యాకల రవికుమార్, పద్మశాలీ సంఘం నాయకులు ఎనగందుల వెంకటి, మ్యాకల నాగరాజు,ఎల్లప్ప,చంద్రమౌళి,రాజు,ఇబ్రహీంపూర్ సొసైటీ వైస్ చైర్మన్ పట్నం తానీషా,ఎంపీటీసీ గణేశ్ తదితరులు ఉన్నారు.



చిన్నశివునూర్‌లో ప్రచారం చేస్తున్న సర్పంచ్ కొటారి అశోక్, నేతలు

## పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పరిశీలన



చేగుంట మండలం ఉల్లితిమ్మాయిపల్లిలో ఎన్నికల పరిశీలికులు

చేగుంట, నవంబర్19 : పోస్టల్ బ్యాలెట్ (హోం పోలింగ్)ను ఎన్నికల పరిశీలకులు పరిశీలించారు. చేగుంట మండలంలోని అనంతసాగర్, ఉల్లితిమ్మాయిపల్లి, కొండపూర్,రుక్మాపూర్, పులిమామిడి, చేగుంట, పోలంపల్లి, రెడ్డిపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన హోం పోలింగ్‌ను రాష్ట్ర ఎన్నికల పరిశీలికులు, దుబ్బాక ఎన్నికల అధికారి గరీమా అగర్వల్ పరిశీలించారు. చేగుంట మండలంలో మొత్తం 35 మంది ఓం పోలింగ్ ఓటర్లు ఉండగా 27మంది 80 ఏండ్లు పైబడిన వృద్ధులు, 8 మంది దివ్యాంగులు ఉన్నారు. ఆదివారం మండలంలోని జరిగిన ఓం పోలింగ్‌లో 22 మంది ఓట్లను వినియోగించుకున్నారు.ఎన్నికల అబ్జర్వర్,ఈఆర్ఓ దుబ్బాక ఎన్నికల అధికారి గిర్మి అగర్వాల్ ఉల్లితిమ్మాయిపల్లిలో పోలింగ్ తీరును పరిశీలించారు. మండల ఏఈఆర్వో గియాసున్నీసా బేగం, మండల ఎన్నికల అధికారి ఆనందర్‌మేరి, నర్సింగ్‌యాదవ్,ఆంజనేయులు, లతంబార్‌రావుతో పాటు పోలీసుల సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ వస్తే చీకటి బతుకులే

- ఎన్నికలొస్తేనే ప్రజలు గుర్తొచ్చారా
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

తూప్రాన్, నవంబర్ 19 : రైతులకు మూడు గంటల కరెంటు కావాలా.. 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇచ్చి మూడు పంటలు కొనే బీఆర్ఎస్ పార్టీ కావాల్నా అని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, ఎన్నికల పరిశీలకుడు విద్యాసాగర్ అన్నారు. తూప్రాన్ మండలం వట్టూరు, నాగులపల్లి, దాతర్‌పల్లి, వెంకటరత్నాపూర్, ఇస్లాంపూర్ గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, బ్యాండ్ మేళాలతో గ్రామస్తులు, మహిళలు బతుకమ్మ, బోనాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లాల దగ్గర కొత్త బిచ్చగాళ్లు వచ్చినట్లు ఎన్నికలు రాగానే కాంగ్రెస్, బీజేపీ నాయకులు వస్తారని, వాళ్ల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. అరవై ఏండ్లు పాలించిన బీజేపీ, కాంగ్రెస్ రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. ముచ్చటగా మూడోసారి గెలిచి, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ చరిత్ర సృష్టించబోతున్నారన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ హయాంలో రూ. 200 ఉన్న పెన్షన్‌ను రూ. 2 వేలకు పెంచిన ఘనత ఒక్క బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వప్న వెంకటేశ్ యాదవ్, జడ్పీటీసీ రాణి సత్యనారాయణ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వెంకటరాంరెడ్డి, సుకన్య రమేశ్, నర్సమ్మ, భగవాన్‌రెడ్డి, జనమ్మ నాయకులు, ప్రజలు భారీ ఎత్తున్న పాల్గొన్నారు.



ఇస్లాంపూర్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



ర్యాలీగా వస్తున్న రాష్ట్ర ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, నేతలు

# మళ్లీ కేసీఆరే సీఎం



12 వార్డులో ఇంటింటి ప్రచారంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి



12వ వార్డులో ఇంటింటి ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

గజ్వేల్ అర్బన్, నవంబర్ 19 : సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు చేశారని, మళ్లీ పక్కాగా కేసీఆరే సీఎం అవుతారని మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి పాతూరి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని 12వ వార్డులో కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్, 16వ వార్డులో కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాతూరి సుధాకర్‌రెడ్డి, ఎన్సీ రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. రైతుబంధు, ఉచిత విద్యుత్, సాగునీటితో రైతులు బంగారు పంటలు పండిస్తూ ఆర్థికంగా బలపడ్డారన్నారు. ఇంటింటికీ తాగునీరు సరఫరా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లతో జీవితానికి భరోసా కలిగిందని ప్రజలు సంతోష పడుతున్నారన్నారు. కేసీఆర్‌ను భారీ మెజార్టీతో ప్రజలు గెలుస్తారని, మళ్లీ కేసీఆరే సీఎం అవుతారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో వార్డుల అధ్యక్షుడు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

**ప్రచారంలో పాల్గొంటున్న మహిళలు..**

గజ్వేల్ పట్టణంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ప్రచారంలో మహిళలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. గజ్వేల్ 12వ వార్డులో కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో మహిళలు పాల్గొని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. నాయకుల కన్నా ఉత్సాహంగా మహిళలు పాల్గొని బీఆర్ఎస్ కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. కేసీఆర్ గెలిస్తేనే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని ప్రజలకు వివరించారు.

## తెలంగాణకు హ్యాట్రిక్ సీఎం కేసీఆరే

గజ్వేల్, నవంబర్ 19 : తెలంగాణకు హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ కావడం పక్కా అని, ప్రతిపక్షాలు చెప్పే మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని, సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష అని ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పిడిచేడ్‌లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిదేండ్లలో కేసీఆర్ సహకారంతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామని, ప్రతి గ్రామంలో కోట్లాది రూపాయల నిధులతో పనులు పూర్తి చేశామన్నారు. ఈసారి ఎన్నికల్లో కేసీఆర్‌కు పిడిచేడ్ నుంచి భారీ మెజార్టీ వచ్చేలా అందరూ కృషి చేయాలన్నారు. గ్రామాల్లోని కార్యకర్తలు ప్రతిఒక్కరూ సైనికుడిలా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, సర్పంచ్ శిల్పాఅశోక్, ఎంపీటీసీ రాజేశ్వరీకృష్ణ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేశ్, నాయకులు రాములు, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పిడిచేడ్ ప్రచారంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, మధు

## జోరుగా ఇంటింటి ప్రచారం

కొండపాక(కుకనూరుపల్లి), నవంబర్ 19 : కుకునూరుపల్లిలో మండల ఇన్‌చార్జి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీ రవీందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎన్ఆర్‌జీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు సద్గుణారవీందర్, మాతపల్లి సర్పంచ్ బచ్చలి మహిపాల్, రాచకొండ కనకయ్య, సీహెచ్ కనకయ్య, ఆశని రాజు, గౌటి అనిల్‌కుమార్, బూరమైన నర్సింహులు, దబ్బెట కృష్ణ, యాదగిరి, ఐలయ్య, ఎల్లం రవి, ఉమార్‌ఖాన్, అజారుద్దీన్, కరుణాకర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.